

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు


జనగామ: పూజలో పాల్గొన్న భక్తులు


చిల్పూరు: చండీ హోమం నిర్వహిస్తున్న భక్తులు


బచ్చన్నపేట: పోచన్నపేటలో పూజలు చేస్తున్న సీఐ, ఎస్సై


స్టేషన్‌ఘన్‌పూర్: పూజలో మాజీ వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి


పాలకుర్తి: చండీయాగంలో భక్తులు


దేవరుప్పుల: మహిషాసురమర్దినిగా వాసవీమాత


జనగామ: వీవర్స్ కాలనీలో పూజ చేస్తున్న శ్రీరాం శ్రీనివాస్ కుటుంబం తదితరులు


జనగామ:శ్రీ విల్లాస్‌కాలనీలో..


బచ్చన్నపేట: కేసిరెడ్డిపల్లిలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు

దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండపాల వద్ద చండీహోమం, కుంకుమార్చన, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కాగా, అమ్మవారు మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భక్తులు, మాలధారులు తదితరులు పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలి


దీక్షకు మద్దతు తెలుపుతున్న రామోజీ

కొడకండ్ల: ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని పూర్తి స్థాయిలో చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని గిర్నితండాలోని తన నివాసం వద్ద జీసీసీ మాజీ చైర్మన్ అభిమన్‌గాంధీనాయక్ చేపట్టిన రెండు రోజుల ఉపవాస దీక్షకు బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఆయన మద్దతు తెలిపారు. బీఆర్‌ఎస్ నాయకులు వెంకటేశ్వర్‌రావు, జ్యోతి, రాజిరెడ్డి, రమేష్, రాజ్‌కుమార్, మహేష్, వెంకన్న, కనకయ్య, సోమాని, ఉపేందర్, ప్రసాద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీహరిని కలిసిన మార్కెట్ డైరెక్టర్లు


శ్రీహరికి కృతజ్ఞతలు తెలుపుతున్న మార్కెట్ డైరెక్టర్లు

రఘునాథపల్లి: జనగామ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం డైరెక్టర్లుగా నియామకమైన కాంగ్రెస్ నాయకులు గాదె రమేశ్, తోటకూరి రమేశ్, ఎండీ బాషుమియా, బంద కుమారస్వామి పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసి నియమకానికి సహకరించడం పట్ల బొకేలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, మారుజోడు రాంబాబు, బొల్లం అజయ్, నిడిగొండ పీఏసీఎస్ చైర్మన్ గంగిడి నర్సింహారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవిగౌడ్, శివకుమార్, సుభాష్‌చందర్‌రెడ్డి, లింగాజీ, నరేందర్, క్రాంతికుమార్, మహేందర్‌రెడ్డి, కిరణ్‌గౌడ్, శివప్రసాద్ పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


గురువులతో పూర్వ విద్యార్థులు

కొడకండ్ల: మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెందిన 2003–04 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. బస్టాండ్ చౌరస్తా నుంచి పాఠశాలకు వరకు గురువులను ఊరేగింపుగా తీసుకెళ్లి సమావేశాన్ని ఏర్పాటు చేసి గురువులు, పాఠశాలతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని వారిని సన్మానించారు. అనంతరం పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.

రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటు


ర్యాలీ నిర్వహిస్తున్న సభ్యులు

పాలకుర్తి టౌన్: టాటా సంస్థల గ్రూపు చైర్మన్, పేద ప్రజల ఆశాజ్యోతి, పద్మభూషణ్ అవార్డు గ్రహీత రతన్ టాటా మృతి భారత దేశానికి తీరని లోటని మహాత్మా హెల్పింగ్ హ్యాండ్ వ్యవస్థాపకుడు గంట రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా నుంచి గుడివాడ చౌరస్తా వరకు రతన్ టాటా చిత్రపటంతో శుక్రవారం ఆయన హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ గంట శ్యామ్, ఎంఈఓ పోతుగంటి నర్సయ్య, ఉపాధ్యాయుడు సూర్యప్రకాశ్, కొడకండ్ల సోషల్ వెల్ఫేర్ పాఠశాల ప్రిన్సిపాల్ తమ్మి దిలిప్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



బచ్చన్నపేట: యువత చదువులతోపాటు క్రీడల్లో రాణించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి అన్నారు. మండలంలోని పోచన్నపేట గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. పలు గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి

చిల్పూరు: వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తామని నూతనంగా ఎంపికైన మల్కాపూర్, పల్లగుట్ట డైరెక్టర్లు మాదిరెడ్డి యశ్వంత్‌రెడ్డి, డాక్టర్ పేరాల సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలుగా ఉన్న తమను గుర్తించి స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో డైరెక్టర్లుగా నియమించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, ఎంపీ కడియం కవితలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

హర్షణీయం

స్టేషన్‌ఘన్‌పూర్: గతంలో జనగామ నియోజకవర్గంలో ఉన్న ఇప్పగూడెంతో పాటు చుట్టుపక్కల గ్రామాల వారికి నామినేటెడ్ పదవుల్లో సరైన అవకాశం వచ్చేది కాదని, ప్రస్తుతం ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి రంగరాయగూడెం గ్రామం నుంచి జూలుకుంట్ల లావణ్య శిరీష్‌రెడ్డికి అందించి సముచితస్థానం కల్పించడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తోట వెంకన్న, దైద ఎలిషన్ అన్నారు. ఘన్‌పూర్‌లో శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ తమ ప్రాంతానికి చెందిన వారికి సముచిత స్థానం కల్పించడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

నివాళి

దేవరుప్పుల: మండలంలోని మున్‌పహాడ్ గ్రామానికి చెందిన కడియం బక్కయ్య(43) గుండెపోటుతో మృతి చెందాడు. కాగా, ఆయన మృతదేహానికి పీఏసీఎస్ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి పూమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మహమ్మద్ జాకీర్ హుస్సేన్, యాకన్న, శ్రీను, యాదయ్య, యాకయ్య తదితరులు ఉన్నారు.

హైమాస్ట్ లైట్ల ప్రారంభం



చిల్పూరు: మండలంలోని శ్రీపతిపల్లిలో హైమాస్ట్ లైట్లను కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేశిరెడ్డి కర్ణాకర్‌రెడ్డి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ రంగు రమేశ్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నరేశ్, ఉపేందర్, రవి, మహేష్, సత్తయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

రఘునాథపల్లి: డీఎస్సీ ఫలితాల్లో ఉపాధ్యాయుడిగా ఎంపికై సీఎం రేవంత్‌రెడ్డితో నియామక పత్రం అందుకున్న మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన కొడగాని మాధవరావును శుక్రవారం గ్రామంలో పలువురు శాలువాలతో సన్మానించారు. మాధవరావుతో పాటు అతని తల్లిదండ్రులు మల్లేష్–సత్తమ్మ దంపతులను సత్కరించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

జనగామ రూరల్: ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టిన ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటన శుక్రవారం మండలంలోని యశ్వంతాపూర్ యూటర్న్ వద్ద చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. డీజిల్ అయిపోయి యశ్వంతాపూర్ యూటర్న్ వద్ద లారీ ఆగి ఉండగా వరంగల్ నుంచి హైదారాబాద్‌కు వెళ్తున్న కారు వేగంగా వచ్చి ఢీకొట్టడంతో డ్రైవర్ వేణుగోపాల్‌కు తీవ్రగాయాలయ్యాయి. అందులో ప్రయాణిస్తున్న రవిరాకుల దయాకర్ స్వల్ప గాయాలు కాగా తీవ్రంగా గాయపడిన వేణుగోపాల్‌ను వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కారు, లారీని తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేశారు.

అభినందనీయం



జనగామ రూరల్: ఎమ్మెల్సీ అమీర్ ఖాన్ తన వేతనం మిల్లత్ ఫండ్‌కు విరాళంగా ఇవ్వడం అభినందనీయమని ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జమాల్ షరీఫ్ అన్నారు. పట్టణంలోని ఏక్ మీనార్ మక్కా మసీద్‌లో శుక్రవారం నమాజ్ అనంతరం ఏర్పాటు చేసిప సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ అందజేసిన విరాళం పేద ముస్లింలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రానున్న రోజుల్లో ముస్లింల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. ఎండీ రఫీ, జామాల్ ఖలీద్, కమల్ అలీమ్, ఇక్బాల్, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలి


మాట్లాడుతున్న సీఐ అబ్బయ్య

నర్మెట: దసరాపండగను ప్రజలు ప్రశాంతగా జరుపుకోవాలని , యువత గంజాయి తదితర మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని సీఐ ముసుకు అబ్బయ్య అన్నారు. మండలంలోని కన్నెబోయినగూడెంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. షీ టీం ప్రత్యేకతలను, డయల్ 100 , సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై నైనాల నగేష్, ఏఎస్‌ఐ చామకూర వెంకట్ రెడ్డి, హెచ్‌సి హిదయత్ అలి, ప్రవీణ్, రమేష్, ధనుంజయ్, వేణు, వినోద్, ప్రజలు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ

చిల్పూరు: మండలంలోని పల్లగుట్ట గ్రామ పంచాయతీ ఆవరణలో జీపీ సిబ్బందికి శుక్రవారం చిల్పూరుగుట్ట ఆలయ శాశ్వత అభివృద్ధి దాత పొట్లపల్లి శ్రీధర్‌రావు దుస్తులు పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి బాపు నాయక్, కారోబార్‌లు ఆనందం, వెంకట్రాజం తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మంటలు


కాలిపోయిన తలుపులు

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వల్ప అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. గుర్తు తెలియని వ్యక్తులు క్లాత్‌కు నిప్పంటించి కిటికీ తలుపులు తెరిచి లోపల వేసినట్టు గుర్తించారు. స్వల్పంగా మంటలు రావడంతో స్థానికులు పంచాయతీ కార్యదర్శి కవితకు సమాచారమిచ్చారు. ఆమె వెంటనే స్పందించి సిబ్బందిని పంపించారు. దీంతో వారు తలుపులు తెరిచి మంటలు ఆర్పారు.









